ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 31 మే 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# భారీ అగ్నిప్రమాదం

- రామాజీపేట, లింగాపూర్‌లో రైతులకు తీవ్ర నష్టం
- వరి గడ్డి కట్టలు అగ్నికి ఆహుతి
- మోటర్లు, పైప్‌లైన్లు కాలిపోవడంతో రైతుల ఆవేదన



రాయికల్, మే 30 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని రామాజీపేట, లింగాపూర్ గ్రామాల పరిసర ప్రాంతాల్లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు గాలికి వేగంగా వ్యాపించి సుమారు వంద ఎకరాలకు పైగా



# జన గణన ప్రక్రియలో .. మరింత అవగాహన

కరీంనగర్ కార్పొరేషన్, మే 30(ప్రజా జ్యోతి ):- జన గణన ప్రక్రియలో మరింత అవగాహన పరిచిఖచ్చితమైన వివరాలను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సెన్సెస్ ఇంచార్జ్ చార్జ్ ఆఫీసర్ బషిరొద్దిన్ సూపర్ వైజర్లు ను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శనివారం రోజు " జన గణన " సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. మొదటి దశ (హౌజ్ లిస్టింగ్) జన గణన ప్రక్రియ విధానం, వివరాల సేకరిస్తున్న తీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. జన గణన పై పలు సూచనలు చేశారు. నగరంలోని హౌజ్ లిస్టు బ్లాక్ల ప్రకారం ప్రతి ఇంటినీ సర్వే చేసి... ఖచ్చితమైన వివరాలను సేకరించేలా సూపర్ వైజర్లు చర్యలు తీస్కోవాలన్నారు. కొంత మంది ఎన్యూమరేటర్లు ప్రక్రియను ఆలస్యంగా చేయడం జరుగుతుందని... వేగవంతం చేసేలా సూపర్ వైజర్లు సూచించాలన్నారు. నిర్ణిత గడువులోగా జన గణన పూర్తి చేయాలని ఆదేశించారు. జన గణన పై సర్వేకు ఎన్యూమరేటర్లు వెళ్లినప్పుడు ఇంటి యజమానులు స్పందించి వివరాలు ఇచ్చేందుకు సహాకరించేలా వారిని అవగాహన పరిచేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు చార్జ్ ఆఫీసర్లు వేణు, శ్రీధర్, జన గణన సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

## డంపు యార్డును తనిఖీ చేసిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



కరీంనగర్ కార్పొరేషన్, మే 30(ప్రజాజ్యోతి ):-కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల మెరుగులో భాగంగా శనివారం రోజు కమీషనర్ ప్రఫుల్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల డంపు యార్డును ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి సందర్శించారు. వ్యర్థాల నిర్వహణ పనుల్లో భాగంగా డంపు యార్డులో పేరుకుపోయిన పాత వ్యర్థాలను తొలగింపులో యం త్రాల సహాయంతో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ ఏ దశలో ఉంది ఎంత మేర వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా నిర్మూ లించారనే వివరాలను ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాల అధిక ారులను అడిగి తెలుసుకున్నారు. బయోమైనింగ్ పనులను మరిం త వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ ప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. అనంతరం డంపు యార్డులో వ్యర్థాల వల్ల అంతర్గతంగా వాయువుల

## ఈదురుగాలుల బీభత్సం

### నేలకొరిగిన గ్రానైట్ పరిశ్రమ షెడ్.



కొత్తపల్లి, మే 30( ప్రజాజ్యోతి )కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం బావుపేట ఆసిఫ్‌నగర్ సమీపంలో శుక్రవారం రాత్రి వీచిన బలమైన ఈదురుగాలులు తీవ్ర నష్టం జరిగింది. ఈదురుగాలుల ధాటికి "భద్రాద్రి గ్రానైట్స్" పరిశ్రమకు చెందిన భారీ షెడ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.షెడ్ కూలిపోవడంతో అందులో ఏర్పాటు చేసిన ఖరీదైన గ్రానైట్ కటింగ్ యంత్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పరిశ్రమలోని ఇతర సామగ్రి కూడా దెబ్బతినడంతో నిర్వాహకులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనాల ప్రకారం

## సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మార్కండేయ కాలనీలో పోలీసుల
కమ్యూనిటీ
కాంటాక్ట్ కార్యక్రమం
పత్రాలు లేని 20 వాహనాల
స్వాధీనం
సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు



## వరి కొయ్యకాళ్లు కాల్చొద్దు..

- రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



# వీఓఏల డిమాండ్లు న్యాయమైనవేఉద్యోగ భద్రత కల్పించాలని విమలక్క డిమాండ్



**వేములవాడ,మే,30:ప్రజాజ్యోతి.** వేములవాడ మండల పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఐకేపీ, వీఓఏల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె శనివారం నాటికి 12వ రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొంటున్న వీఓఏలకు అరుణోదయ సాంస్కృతిక సారథి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ప్రజా గొంతుక విమలక్క సంఘీభావం ప్రకటించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆమె వీఓఏలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడిన విమలక్క గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వీఓఏలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. వీఓఏలకు కనీస వేతనం రూ.20 వేలుగా నిర్ణయించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారుఅర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించడంతో పాటు సాధారణ ఆరోగ్య బీమా సౌకర్యాలు అందించాలని సూచించారు జీఓ నంబర్ 58లో అవసరమైన సవరణలు చేసి వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటాన్ని విరమించవద్దని, తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీఓఏలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకల

**- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,పండ్ల పంపిణీ**

**- కరీముల్లాషా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ,అన్నదానం**





**కరీంనగర్ టౌన్,మే 30( ప్రజాజ్యోతి )** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఇందిరా చౌక్‌తో పాటు పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్‌లు, ప్రత్యేక ప్రార్థనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇందిరా చౌక్‌లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌తో కలిసి కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీధర్ బాబు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా సేవలందించిన ఆయన తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చారని పేర్కొన్నారు. తన తండ్రి శ్రీపాదరావు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు నుంచే శ్రీధర్ బాబు ప్రజా సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.నగరంలోని వివిధ ప్రాంతాల్లో కూడా జన్మదిన వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్‌లో కాంగ్రెస్ నాయకుడు వీర దేవేందర్ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి రాగి జావ పంపిణీ చేశారు. అంబేద్కర్ స్టేడియంలో గుడిపాటి రమణారెడ్డి ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కేక్ కట్ చేశారు. పాలిటెక్నిక్ వెటర్నరీ కాలేజీ గ్రౌండ్‌లో కార్పొరేటర్ వరాల నర్సింగం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

కోతిరాంపూర్‌లో కార్పొరేటర్ పడిశెట్టి వసంత భూమయ్య ఆధ్వర్యంలో గిద్దె పెరుమాళ్ల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎస్సీ సెల్ నాయకుడు జీడీ రమేష్ ఆధ్వర్యంలో కోర్టు సర్కిల్ వద్ద కేక్ కట్ చేశారు. గాంధీ రోడ్డులోని వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో అసంపల్లి వాసు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.అలాగే బస్టాండ్ ఎదుట ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు పోతారపు సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మజ్జిగ పంపిణీ చేశారు. మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో కరీముల్లాషా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పూల చాదర్ సమర్పించారు. మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ నాగుల సతీష్ ఆధ్వర్యంలో కామన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, మైనారిటీ వైస్ చైర్మన్ కలియుముద్దీన్ ఆధ్వర్యంలో కశ్మీర్ గడ్డ రైతు బజార్ వద్ద కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమాల్లో ఆకారపు భాస్కర్ రెడ్డి, కర్ర రాజశేఖర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వంగల విద్యాసాగర్, చర్ల పద్మ, కొట్టే ప్రభాకర్, మామిడి సత్యనారాయణ రెడ్డి, దిండిగాల మధు, గోపు మల్లారెడ్డి, గంగుల దిలీప్, అమీర్, అబ్దుల్ బారి, మాదాసు శ్రీనివాస్, బొబ్బిలి విక్టర్, కుంభాల రాజకుమార్, జొన్నల రమేష్, షబానా, వరదాల లింగమూర్తి, మూల కృష్ణారెడ్డి, జమీల్ ఖాన్, తోట అంజయ్య, మాలోతు మహాలక్ష్మి, స్వప్న శ్రీ, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## రేణికుంట లో అమ్మ మాట అంగన్వాడీ బాట



**తిమ్మాపూర్ మే 30 ( ప్రజాజ్యోతి )** :-కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో శనివారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంను అంగన్వాడీ సెంటర్ లో నిర్వహించారుఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతు పిల్లలను అంగన్వాడీ కేంద్రమకు పంపించాలని ఆటపాటలతో విద్య అనేది నేర్పడం జరుగుతుందాని, గర్భవతులకు, బాలింతలకు,పిల్లలకు మంచి పౌష్టికాహారంను అందిస్తున్నారాని తెలిపారు, అమ్మ మాట అంగన్వాడీ బాట ర్యాలీ చేసి పిల్లలకు యూనిఫామ్ పంపిణి చేసి ప్రైమరీకి వెళ్లే పిల్లలకు విద్యారంభం ఇసిసిఇ ధ్రువీకరణ పత్రం, అందజేశారు కార్యక్రమంలో ఈ సర్పంచ్ ఎలుక అంజనేయులు, కనపర్తి చంద్రశేఖర్ తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్ సీడీపీఓ మేడం,గ్రామ పెద్దలు, గోనెల సంపత్, తిర్మలయ్య తల్లులు, టీచర్లు స్వరూప,రజిత తదితరులు పాల్గొన్నారు.

## వివో ఏ లకు సంఘీభావం తెలిపిన బిజెపి నాయకులు



**గంభీరావుపేట మే 30 ( ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కో దే రమేష్ ఆధ్వర్యంలో వివో ఏ లకు రోజున మద్దతుగా తెలిపారు. వారు మాట్లాడుతూ,, వారి యొక్క ఉద్యోగ భద్రత మరియు కనీస వేతనం 20,000 వంటి డిమాండ్ల కొరకు జీవో(58) ను సవరించి సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ అమలు చెయ్యాలి.మరియు గుర్తింపు పొందిన వివో ఏ లను సీసీ లు గా పదోన్నతి కల్పిస్తూ ఆరోగ్య భద్రత పట్ల బీమా సదుపాయం కల్పించాలనే నిరవదిక సమ్మె కు భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరపున మద్దతు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవ సాని కృష్ణ, పత్తి స్వామి రాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు బిద్ది నర్సింలు నాయకులు పత్తి స్వామి సర్వోత్తమ్ డాక్టర్ సత్యనారాయణ స్వామి దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి తిరుపతి దేవ గౌడ్ నర్సింలు శ్రీనివాస్ గౌడ్ లింగం ప్యాల్య నాయక్ రాజు బాలయ్య నవీన్ దేవేందర్ నాయక్ సత్యం తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### జిల్లా ప్రశిక్షణ శిబిరంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు



**తిమ్మాపూర్ మే 30 ( ప్రజాజ్యోతి )** :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళా శాలలో శనివారం జిల్లా ప్రశిక్షణ శిబిరంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ అయన తో పాటు జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ శ్రీనివాస్, రమేష్ రెడ్డి బాస సత్యనారాయణ రావు, తదితరులు ఉన్నారు

## నూతన పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన బిజెపి నాయకులు



గంభీరావుపేట మే 30 (ప్రజా జ్యోతి); గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ ను శనివారం రోజున గ్రామ పంచాయతీ ఆవరణలో మర్యా ద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బీజేపీ నాయకులు శ్రవణ్ యాదవ్ మరియు శ్రీనివాస్ యాదవ్ అదే విధంగా గ్రామస్థులు బాలరెడ్డి బంటు మహేష్ వార్డు సభ్యులు గంధం ఎల్లయ్య పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.



కరీంనగర్ కలెక్టరేట్, మే 30 (ప్రజాజ్యోతి ) కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న ఆధ్వర్యంలో శనివారం మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆకుల నరసన్న కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మార్కెట్ యార్డ్ సిబ్బంది అధికారులు హమాలీలు కూలీలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో పాల్గొన్నారు. వారందరికీ స్వీట్లు మజ్జిగ ప్యాకెట్లు నరసన్న అందజేశారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్ మాలోతూ కవిత కాంగ్రెస్ నాయకులు సముద్రాల రమణారావు డాక్టర్ రాజన్న వెల్పుల వెంకటేష్ కనకం రాజు నారోజు రాకేష్ క్రాంతిమిడిదొడ్డి కపిల్ మాధవ్ రాజేష్‌పత్యం లక్ష్మీనారాయణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిరాణా పాన్ షాప్ లలో ఎస్ ఐ తనిఖీలు



ఇల్లంతకుంట మే 30(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బాబాసాహెబ్ గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు శనివారం రోజు ఇల్లంతకుంట ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పలు కిరాణా పాన్ షాప్ లలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ అశోక మాట్లాడుతూ కిరాణా పాన్ షాప్ ల యజమానులు గంజాయి మత్తుపదార్థలు అమ్మకూడదని హెచ్చరించారు యువత వీటికి అలవాటుపడి చెడు దారులలో పయనించే అవకాశం ఉందని తెలిపారు ఈ తనిఖీ లాలో డాగ్. స్క్వాడ్ ఇంచార్జ్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొనారు

# డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు

### – పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య



పెద్దపల్లి, ప్రతినిధి మే 30 ప్రజా జ్యోతి; పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న మందల ఆస్పత్రి వద్ద ప్రధాన డ్రైనేజీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడంతో మున్సిపల్ సిబ్బంది శనివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టి వాటిని తొలగించారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఇంటి నుంచి వెలువడే చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా వేరు చేసి ప్రతి శుక్రవారం మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ప్రజలు తమ ఇళ్ల ముందు ఉన్న మురికికాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పట్టణ పరిశుభ్రత కోసం మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే పెద్దపల్లిని "స్వచ్ఛ పెద్దపల్లి"గా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణలో కృషి చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఈ సందర్భంగా చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సేవలకు గౌరవ వందనం..

### – పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘన వీడ్కోలు



రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) : సంస్థ అభివృద్ధిలో దశాబ్దాల పాటు కీలక పాత్ర పోషించిన ఉద్యోగులను గౌరవిస్తూ పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి వీడ్కోలు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పలికారు. రామగుండం-3 ఏరియా జీఎం కార్యాలయంలో డిప్యూటీ సూపరిండెంట్ (పీ.ఏ టు జీఎం)గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఎలిశెట్టి విశ్వేశ్వర్‌ను ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆధ్వర్యంలో సన్మానించారు. సుమారు 37 ఏళ్లపాటు వివిధ హోదాల్లో సంస్థకు సేవలందించిన ఆయన అంకితభావం ఆదర్శప్రాయమని జీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్వో టు జీఎం బండి సత్యనారాయణ, పి.రాజారెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగాధిపతులు వీటీ మురళీకృష్ణ, రాజేంద్ర కుమార్, ఐలయ్య, అప్సర్ భాష, ఆర్. రాజేశ్వరి, రవిచరణ్, శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సన్మానించిన కార్మిక సంఘాల నేతలు

శనివారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసీ-1లో పదవీ విరమణ పొందుతున్న ఎలక్ట్రికల్ ఫోర్‌మెన్ ఇన్‌చార్జి కాలకుంట్ల సుధాకర్ రావు, ఈపీ ఆపరేటర్ శివ ప్రకాష్ ప్రసాద్‌లకు ఘన సన్మానం నిర్వహించారు. ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఎంఎస్ ప్లాంట్ డీజీఎం, ఇన్‌చార్జి ప్రాజెక్టు అధికారి గుండేటి శంకర్, ఎస్ఓ టు జీఎం రాముడు, గని మేనేజర్ రావుల పాపయ్య, అధికారులు మధు, పోలు రాజు, సంక్షేమ అధికారి సాయి స్వరూప్, ఏఐటీయూసీ నాయకుడు కె.మల్లేష్ యాదవ్, ఐఎన్టీయూసీ ఏరియా కోశాధికారి కొలిపాక సారయ్య, నాయకులు ఎం.ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఎం.నరేష్ కుమార్, జంజర్ల తిరుపతి, రాజన్న, వినయ్, తిరుమలేష్, కృష్ణమూర్తి, రఫీ, చిట్టబోయిన శ్రీనివాస్, దిలీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు సంస్థలో నాలుగు దశాబ్దాలపాటు అందించిన సేవలతో పాటు యోగా ద్వారా సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా యోగా, ఆరోగ్య చైతన్య కార్యక్రమాలను కొనసాగిస్తానని సుధాకర్ రావు తెలిపారు.

## మొట్లపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు 57వ. జన్మదిన వేడుకలు.

కాల్వ శ్రీరాంపూర్ మే 30(ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మొట్లపల్లి గ్రామంలో. మంత్రి శ్రీధర్ బాబు 57 వ జన్మదిన వేడుకలను సర్పంచ్ తుల మనోహర్రావు ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు .కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ధూప దీప నైవేద్య రాష్ట్ర అధ్యక్షులు నిట ట్టూరి సతీష్ శర్మ .ఉప సర్పంచ్ బొమ్మెళ్ళ సుమలత సదయ్య. వార్డు సభ్యులు బెజ్జాల సంపత్. దొమ్మటి పోచా లు. సముద్రాల వసంత రాజేశం. గాదర్ల శారద మొండయ్య. బెజ్జాల మానస రవి. ఉపాధిహామీ కూలీలు. తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ అధికారులకు పైసలు ఇస్తే ఇంటి నిర్మాణానికి ఇష్టారీతిన పర్మిషన్

**- అక్రమ నిర్మాణాలను ఆపే అధికారే లేడా?.........**
**-రోడ్డు మీద అయినా ఇంటి నిర్మాణం చేసుకోవచ్చు**
**-కలెక్టర్ కు ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు కూడా స్పందన కరువా......?**
**-దిక్కు తోచని స్థితిలో ఫిర్యాదుదారులు...**





**గంభీరావుపేట మే 30 ( ప్రజా జ్యోతి):** పంచాయతీ అధికారులకు పైసలిస్తే ఇంటి నిర్మాణానికి స్థలంతో సంబంధం లేకుండా సెట్ బ్యాగ్ లేకుండా విచ్చలవిడిగా పర్మిషన్లు తీసుకోవచ్చు అనడానికి గంభీరావుపేట మండల కేంద్రంలోని దోషల గూడెం లో నిర్మిస్తున్న బరిగేల కళ్యాణి నిర్మిస్తున్న ఇల్లు నిదర్శనం. వివరాలకు గత సంవత్సరంలో దోసలగూడెం కాలనీలో బరిగెల కళ్యాణి భర్త రాజు అనువారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు అయినది. కాగా వీరికి ఉన్న స్థలంలో ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా రోడ్డుకు ఆనుకొని ఇంటి నిర్మాణం ప్రారంభించారు. బరిగేలా నర్సింలు, పత్తిరి సతీష్ అనువారు తమ కాళీ స్థలాలు ఇంటి నిర్మాణం వెనుక ఉన్నాయని భవిష్యత్తులో తాము ఇంటి నిర్మాణం చేసుకుంటే ఎలాంటి వాహనాలు వెనుకకు రాలేవని ప్రభుత్వ నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ చేసుకొని ఇంటిని నిర్మాణం చేసుకోవాలని తెలిపారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శికి నవంబర్19 రోజున తమ ఇండ్ల ఆవరణలో ఎలాంటి సేట్ బ్యాగ్ లేకుండా ఇంటి నిర్మాణం జరుగుతుందని, దీనికి ఎలాంటి పర్మిషన్ ఇవ్వరాదని, సెట్ బ్యాక్ అయ్యాకే పనులు ప్రారంభించాలని ఆక్షేపణ పత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శి పట్టించుకోకుండా బేస్ మీట్ వరకు నిర్మాణ పనులు జరగడంతో తిరిగి మళ్లీ అభ్యంతరం తెలపడంతో సదర్ పంచాయతీ కార్యదర్శి ఇంటి నిర్మాణ పనులను నిలుపుదల చేశారు. పంచాయతీ కార్యదర్శి నిర్మాణదారులతో ఇంటి పక్కన వారి కి ఎలాంటి అభ్యంతరం లేదని రాతపూర్వకంగా ఇస్తేనే ఇంటి నిర్మాణ పనులు చేసుకోవడానికి అవకాశం ఇస్తానని లేనిచో నిర్మాణ పనులు నిలపాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఇంటి నిర్మాణం యజమాని అభ్యంతరం తెలిపిన వారిపై ఒత్తిడి తీసుకొచ్చి తామే ఒక తెల్ల కాగితంపై ఎలాంటి అభ్యంతరం లేదని రాసి సదరు నర్సింలు, సతీష్ లతో బెదిరించి సంతకాలు చేయించి పంచాయతీ కార్యదర్శి కి ఇచ్చినట్లుగా బాధితులు తెలియజేశారు. తిరిగి పనులు ప్రారంభమవడంతో పంచాయతీ కార్యదర్శి దగ్గరికి వెళ్లి ఇదేంటని అభ్యంతరం తెలిపిన మీరు ఎలాంటి అభ్యంతరం లేనట్టు లెటర్ ఇచ్చినందుకు పనులుప్రారంభమయ్యాయని తెలిపారు. అట్టి లెటర్ కు మాకు ఎలాంటి సంబంధం లేదని వారు ఎంత చెప్పినా పంచాయతీ కార్యదర్శి వినకపోవడంతో ఈనెల 5 మరియు 11వ తేదీలలో రెండు సార్లు ప్రజావాణిలో సైతం కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సెట్ బ్యాక్ లేకుండా ఇంటి నిర్మాణం ఏంటని కలెక్టర్ అధికారులను పంపిస్తానని సమాధానం చెప్పి పంపించారు. రెండవసారి ఇంటి నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి వివరాలతో పాటు నిర్మాణ ఫోటోలతో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, గంభీరావుపేట ఎంపీఓ, ఫిర్యాదుదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచారణకు వచ్చినట్లుగా తెలుసుకొని, అక్కడికి ఫిర్యాదుదారులు వెళ్ళాగా ఎంపీఓ, సైతం ఇంటి నిర్మాణం కచ్చితంగా చేసుకొని తిరతారని మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని వారికి తెలుపగా, ఇదే విషయాన్ని రాతపూర్వకంగా వ్రాసియమని సదరు ఫిర్యాదుదారులు ఎంపీఓను కోరినట్లు తెలిపారు. ఆఫీస్ కి వస్తే అధికారికంగా రాసి ఇస్తానని ఎంపీవో తెలుపగా ఫిర్యాదారులు సదరు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళగా మళ్లీ ఇక్కడికి ఎందుకు వచ్చారని ఎదురు ప్రశ్నించిన ఎంపిఓ ను చూసి ఫిర్యాదుదారులు అవాక్కయ్యారు. రాతపూర్వకంగా రాసిస్తానని రమ్మని చెప్పి ఇలా మాట్లాడుతునా్నరేంటని అడుగగా ఇక్కడి నుండి వెళ్లకపోతే మీపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని ఎంపీఓ ఫిర్యాదారులను బెదిరించినట్లుగా తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పలమార్లు సందర్శించిన పనులు ఆపుతానని తెలుపుతూ వారితో కుమ్మక్కై డబ్బులకు కక్కుర్తి పడి విచ్చలవిడిగా పర్మిషన్ ఇచ్చాడని అందుకే ఈ విధంగా రోడ్లపై విచ్చలవిడిగా ఇంటి నిర్మాణలు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మీకు ఏదైనా కావాలంటే నిర్మాణం చేసున్న వారితో మాట్లాడి మీకు సెటిల్మెంట్ చేస్తానని పంచాయతీ కార్యదర్శి చెప్పడం దారుణమన్నారు. న్యాయం చేయాల్సిన అధికారులే ఇంత దిగజారిపోతే ఇక తాము ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక చివరికి విలేకరులను సాంప్రదించాల్సి వచ్చిందని వారు తమ ఆవేదనను విలేకరులతో తెలుపుకున్నారు. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారులు ఇట్టి నిర్మాణంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, విచారించి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని అన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**గంగాధర మే 30: (ప్రజా జ్యోతి):** మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సర్పంచ్ దీకొండ బాబ లక్ష్మి - మధు శనివారం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను మరియు అరటి పండ్లను పంపిణీ చేశారు. గత కొద్ది రోజులుగా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యం లో కూలీలు వడదెబ్బకు గురి కాకుండా ఉండటానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు దీకొండ బాబ లక్ష్మి - మధు తెలిపారు. ఎండ వేడిమి నుంచి తట్టుకోవడానికి తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఆమె కూలీలకు సూచించారు.. ఈ కార్య్ర కమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్,



**శంకరపట్నం మే 30 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండలంలోని కేశవపట్నం-2 అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యతో పాటు సామాజిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు. అనంతరం చిన్నారులకు యూనిఫాంలు పంపిణీ చేసి, అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుబత్తిని విజయ్, గ్రామ కార్యదర్శి నరసయ్య, పాల్గొన్నారు.

## వీణవంకలో ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**వీణవంక, మే 30(ప్రజా జ్యోతి)**రాష్ట్ర ఐటీ, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు 57వ జన్మదిన వేడుకలను వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో డీసీసీ అధ్యక్షుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీధర్ బాబు ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు మంత్రిగా సేవలందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా తెలం గాణకు ఐటీ పెట్టుబడులను ఆకర్షిస్తూ రాష్ట్ర ప్రగతిలో ప్రత్యే క పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు జన్మది నాన్ని వీణవంక మండల కేంద్రంలో నిర్వహించడం ఆనందంగా ఉందని, మండల ప్రజల తరఫున ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచ్ జడల శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు వావినీల సత్యనా రాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చిన్నాల ఐలయ్య, మ్యాక వీరయ్య, డైరెక్టర్ మాదాసు సునీల్, నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, ఒడ్డపల్లి కొమురయ్య, అలె మధు సూదన్, గుంటి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, ఎల్కపల్లి లక్ష్మణ్, మడ్డి అనిల్, గోటే రాజయ్య, అప్పని శ్రీనివాస్, రమేష్, మోటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డంపు యార్డును తనిఖీ చేసిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్ కార్పొరేషన్, మే 30(ప్రజాజ్యోతి ):-**కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య పనుల మెరుగులో భాగంగా శనివారం రోజు కమీషనర్ ప్రఫుల్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల డంపు యార్డును ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి సందర్శించారు. వ్యర్థాల నిర్వహణ పనుల్లో భాగంగా డంపు యార్డులో పేరుకుపోయిన పాత వ్యర్థాలను తొలగింపులో యంత్రాల సహాయంతో కొనసాగుతున్న బయోమైనింగ్ ప్రక్రియను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. ప్రస్తుతం ఈ ప్రక్రియ ఏ దశలో ఉంది ఎంత మేర వ్యర్థాలను బయోమైనింగ్ ద్వారా నిర్మూలించారనే వివరాలను ఇంజనీరింగ్, పారిశుధ్య విభాగాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయోమైనింగ్ పనులను మరింత వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ ప్రతినిధులను, అధికారులను ఆదేశించారు. అనంతరం డంపు యార్డులో వ్యర్థాల వల్ల అంతర్గతంగా వాయువుల కారణంగా పలు చోట్ల మంటలను పొగను కమీషనర్ పరిశీలించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు, కాలనీ వాసులకు ఎలాంటి అబ్బందులు కలగకుండా తక్షణమే పొగను అదుపు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డంపు యార్డులో నిరంతరం పర్యవేక్షిస్తూ... ఫైర్ సేఫ్టీ చర్యలు పాటించాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నగరపాలక సంస్థ పనిచేస్తోందని, వ్యర్థాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డంపు యార్డు ద్వారా స్థానిక ప్రజలు ఇబ్బందులు కలగకుండా బయోమైనింగ్ ప్రక్రియ వేగవంతం చేశామని తెలిపారు. డంపు యార్డును పూర్తిగా ప్రక్షాలన చేసి ప్రజల ఇబ్బందులు త్వరలోనే తొలగిస్తామని తెలిపారు.

# లింగన్నపేట లో మన ఊరు మనబడి అంగన్వాడి బడిబాట కార్యక్రమం



**గంభీరావుపేట మే 30 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోఅంగన్‌వాడీ బడి బాటా కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని, ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి సేవలను ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక మాట్లాడుతూ, మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలు ఆటపాటల ద్వారా ప్రాథమిక విద్యతో పాటు సామాజిక నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకుంటారని తెలిపారు.

# ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**– ఆలయాల్లో ప్రత్యేక అర్చనలు.. గ్రామాల్లో కేక్ కటింగ్, రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు**





**రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, రక్తదాన శిబిరాలు, కేక్ కటింగ్ కార్యక్రమాలు, అన్నదానాలు, పండ్ల పంపిణీ, మజ్జిగ పంపిణీ వంటి సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలు ప్రత్యేకంగా నిలిచాయి. మంత్రి ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని కోరుతూ పలు గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో అర్చనలు నిరవ్హించగా, మరోవైపు యువత, కార్యకర్తలు సామాజిక సేవా కారక్రమాల్లో పాల్గొని జన్మదిన వేడుకలను అర్థవంతంగా జరిపారు.

**నాగేపల్లిలో...**

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 29 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయగా వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కేక్ కటింగ్, పండ్ల పంపిణీ, పులిహోర పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో రొడ్డ బాపన్న, ఎల్లే రామ్మూర్తి, తీగల సమ్మయ్య, ఎరుకుల బాబురావు, తీగల సదయ్య, బండారి సదానందం, కండె పోషం, మైదం భారతి వరప్రసాద్, ఆరెల్లి దేవక్క-కొమురయ్య, వనం రామ్‌చందర్‌రావు, కొండవేన దివ్య సుధాకర్, రొడ్డ మౌనిక కుమార్, ఇల్లందుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

**రత్నాపూర్‌లో..**

మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను రత్నాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ధర్మల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ మంత్రి ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

లద్నాపూర్‌లో..

గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు తోగరి చంద్రయ్య ఆధ్వర్యంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు చేసి అనంతరం కేక్ కట్ చేశారు. భక్తులకు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తొట్ల తిరుపతి యాదవ్, రొడ్డ బాపన్న, మైదం వరప్రసాద్, వనం రామచంద్రరావు, బీవీ స్వామిగౌడ్, ఆరెల్లి దేవక్క-కొమురయ్య, బండారి సదానందం, కండె పోషం తదితరులు పాల్గొన్నారు.

**రామయ్యపల్లిలో..**

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులిలి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరెల్లి దేవక్క-కొమురయ్య గౌడ్, దేవునూరి రజిత-శ్రీనివాస్, మొగిలి నరేష్, కన్నూరి ఓదెలు, శంకేసి రాయమల్లు, కన్నూరి కర్ణాకర్, సతీష్ బిల్లా, అరెల్లి మహేందర్ గౌడ్, శీలం రాజయ్య, జిల్లాల అరుణ్, కన్నూరి సదిలిలితో పాటు గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

**ఆదివారంపేటలో...**

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గోత్ర నామాలతో పూజలు నిర్వహించగా హరిదాస గోత్రం ఆలయ ప్రాంగణంలో మారుమ్రోగింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అట్టె తిరుపతిరెడ్డి మాట్లాడుతూ శ్రీధర్ బాబు శతాయుష్షుతో ప్రజాసేవ కొనసాగించాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

**బేగంపేటలో..**

కాంగ్రెస్ నాయకుడు దాసరి శివ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం 200 మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాతంగి సంజీవరాణి, నేదురు సురేష్, అంకతి కుమార్, దుర్కి కొమురయ్య, చొప్పరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మేకల కాపరి మృతి



**రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) :** వడదెబ్బతో మేకల కాపరి మృతి చెందిన ఘటన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామం గోకులనగర్‌లో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఇట్టవేన ఓదెలు యాదవ్ మేకల కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బుధవారం ఓదెలు యాదవ్ రోజువారీ పనులు ముగించుకుని ఇంటికి చేరుకున్న అనంతరం ఒక్కసారిగా స్పృహ కోల్పోగా, కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తీవ్రమైన ఎండలు, వడగాలుల కారణంగానే వడదెబ్బ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా, ఇటీవలే కుమార్తె వివాహం జరిపించిన నేపథ్యంలో ఈ అకాల మరణం కుటుంబాన్ని, బంధుమిత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తీవ్ర ఎండల్లో విధులు.. కార్మికుల భద్రతపై ఆందోళన

- సింగరేణి కార్మికుల ప్రాణాల కంటే ఉత్పత్తే ముఖ్యమా?
- షిఫ్ట్ సమయాలు తగ్గించకపోవడం దురదృష్టకరం
- జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్



**రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న తీవ్ర ఎండలు, హీట్‌వేవ్ పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి కార్మికుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని షిఫ్ట్ సమయాలను వెంటనే సవరించాలని బీజేపీ నేత, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొల్మూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం వేసవిలో కార్మికుల కోసం ప్రత్యేకంగా పని వేళలను తగ్గించే నిర్ణయం తీసుకునే సింగరేణి యాజమాన్యం, ఈ ఏడాది ఇప్పటి వరకు అలాంటి చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం, ప్రాథమిక సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం బొగ్గు గని ప్రాంతాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, ఓపెన్‌కాస్ట్ గనుల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. మధ్యాహ్నం వేళల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు వడదెబ్బ, డీహైడ్రేషన్, తీవ్ర అలసట వంటి ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. కార్మికుల ఆరోగ్యం కంటే ఉత్పత్తికే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. వెంటనే మొదటి షిఫ్ట్‌ను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరిమితం చేయాలని, రెండో షిఫ్ట్‌ను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించాలని, జనరల్ షిఫ్ట్ ఉద్యోగులకు మధ్యాహ్నం బహిరంగ పనులను తగ్గించాలని సూచించారు. అలాగే ప్రతి పని ప్రదేశంలో చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని కోరారు. దేశ విద్యుత్ ఉత్పత్తికి వెన్నెముకగా నిలుస్తున్న సింగరేణి కార్మికుల ఆరోగ్యం, భద్రతకు యాజమాన్యం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వేసవి ముగిసే వరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. లేకపోతే కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలతో మంత్రి జన్మదిన వేడుకలు



**ముత్తారం, మే 30 (ప్రజాజ్యోతి) :** ాతెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 57వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని ముత్తారం మండలంలోని పోతారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ నాయకుడు చెల్కల జితేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసి మంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రజాసేవ, నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, ధర్మారంపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, వార్డు సభ్యులు గడ్డం సరిత-రవీందర్, చింతల అనిల్, ఇట్టం రమేష్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నెత్తెట్ల కిరణ్, నాయకులు బండ సమ్మయ్య, చెల్కల ఓదెలు, సంగెం వెంకటరాజం, బత్తుల రాజయ్య, బత్తుల మల్లేష్, చెల్కల నరేందర్, మల్యాల వెంకటరాజం, జంగిటి తిరుపతి, బండ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యకాళ్లు కాల్చొద్దు..

## - రైతులకు అవగాహన కల్పించిన అధికారులు



**రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) :** రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కొయ్యకాళ్ల కాల్చివేత వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ, వరి కొయ్యకాళ్లు కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. అలాగే విద్యుత్ వైర్లు, స్టార్టర్లు దెబ్బతినే ప్రమాదం కూడా ఉందన్నారు. కొయ్యకాళ్లను కాల్చకుండా కల్టివేటర్‌తో భూమిని చదును చేసి, నీరు పెట్టి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డికంపోజర్ వాడితే 15 రోజుల్లో అవి కుళ్లిపోయి సేంద్రియ పదార్థంగా మారి భూమి సారాన్ని పెంచుతాయని వివరించారు. వరి కొయ్యకాళ్లు కాల్చిన రైతులకు రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. తహసీల్దార్ సుమన్ మాట్లాడుతూ రైతులు కొయ్యకాళ్లను కాల్చకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. ఎంపీడీవో శైలజారాణి మాట్లాడుతూ కొయ్యకాళ్ల కాల్చివేత కారణంగా మంటలు వ్యాపించి గ్రామాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, గ్రామసభలు నిర్వహించి రైతులు కొయ్యకాళ్లకు నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచులు నిర్ణయించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

**మార్కండేయ కాలనీలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం**

**పత్రాలు లేని 20 వాహనాల స్వాధీనం**

**సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు**





**సుల్తానాబాద్, మే 30: (ప్రజా జ్యోతి)** సైబర్ మోసాలు, ఆస్తి సంబంధిత నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ సీఐ రంజిత్‌రావు సూచించారు. శనివారం పట్టణంలోని మార్కండేయ కాలనీలో నిర్వహించిన పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ప్రజలతో మమేకమై శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములుగా చేయడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఆస్తి నేరాలు, శాంతిభద్రతల అంశాలపై అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.అనంతరం పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని ఆరు నాలుగు చక్రాల వాహనాలు, 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని చట్టపరమైన చర్యలు ప్రారంభించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, బీమా పత్రాలు తదితర డాక్యుమెంట్లు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్, పోలీసు సిబ్బంది, స్థానిక కౌన్సిలర్ చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తంగళ్లపల్లి బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు**



**తంగళ్లపల్లి మే 30 (ప్రజా జ్యోతి)** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు అన్నారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయాన్ని బీజేపీ నాయకులతో ముట్టడించారు. ఈ సందర్భంగా వెన్నమనేని శ్రీధర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగంగా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, కోల అంజనేయులు,బక్కిశెట్టి రాజు,బొలగం భాస్కర్,జంగం కిషన్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సై వేణుగోపాల్ సేవలు ఆదర్శనీయం



సుల్తానాబాద్, మే 30:( ప్రజా జ్యోతి) విధి నిర్వహణలో ఎస్సై వేణుగోపాల్ అందించిన సేవలు పోలీసు శాఖకు ఆదర్శంగా నిలిచాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ఎస్సై వేణుగోపాల్ పదవీ విరమణ సందర్భంగా రామగుండం కమిషనరేట్‌లో ఆయనను కమిషనర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ఎస్సైగా వేణుగోపాల్ శాంతిభద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఉద్యోగ జీవితమంతా క్రమశిక్షణ, నిజాయితీ, సేవా దృక్పథంతో పనిచేసి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని అన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ ఎల్లప్పుడూ వేణుగోపాల్‌కు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగిగా ఆయన చూపిన క్రమశిక్షణ, విధి నిర్వహణలోని నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొని వేణుగోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పదవీ విరమణ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలియజేశారు.

## సామాజిక సమానత్వమే రాజ్యాంగ లక్ష్యం

### – బేగంపేటలో రాజ్యాంగ అవగాహన సదస్సు



రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) : రామగిరి మండలం బేగంపేట గ్రామంలో తహసీల్దార్ పి. సుమన్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలన, కులవివక్ష నిర్మూలన, రాజ్యాంగ విలువలు, పౌర హక్కుల ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ప్రస్తావించిన పలు స్థానిక సమస్యలను విన్న తహసీల్దార్ పి. సుమన్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బేగంపేట సర్పంచ్ మంథని చంటి, ఏఎంఐ స్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకుడు బూడిద సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, ఉపసర్పంచ్ రేణుక, వార్డు సభ్యురాలు సంజీవరాణి, ఆశా వర్కర్ రాజేశ్వరి, జీపీవో దేవయ్య, కారోబార్ రాంచందర్ తో పాటు రేణికుంట్ల కొమురయ్య, మాతంగి కొమురయ్య, శంకర్, రాజయ్య, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మెల్విన్ జోన్స్ మెడల్ అందుకున్న మేకల మారుతి యాదవ్



రామగిరి, మే 30 (ప్రజాజ్యోతి) : సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీకి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ పేరుతో అందించే అత్యున్నత గౌరవాల్లో ఒకటైన "మెల్విన్ జోన్స్ మెడల్"ను క్లబ్ అధ్యక్షుడు లయన్ మేకల మారుతి యాదవ్ అందుకున్నారు. సుల్తానాబాద్‌లో నిర్వహించిన లయన్స్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ చైర్‌పర్సన్ లయన్ ఘట్టమనేని బాబురావు చేతుల మీదుగా ఈ పురస్కారం ప్రదానం చేయగా, కార్యక్రమానికి జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు, నిత్యావసర వస్తువుల పంపిణీ, కంటి ఆపరేషన్లు, నేత్రదాన అవగాహన కార్యక్రమాలు, నేత్రాల సేకరణ వంటి సేవా కార్యక్రమాలను అతిథులు ప్రశంసించారు. అలాగే క్లబ్ సభ్యులు డా. శరణ్య యాదవ్, గంట వెంకటరమణ రెడ్డి, టీవీ సురేష్ బాబు, బుదర్తి బుచ్చయ్యలను శాలువాలతో సన్మానించారు. పురస్కారం అందుకున్న అనంతరం మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ, ఈ గౌరవం తనకు వ్యక్తిగతంగా కాకుండా క్లబ్‌లోని ప్రతి సభ్యుడి సేవా నిబద్ధతకు దక్కిన గుర్తింపని అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ నాయకత్వానికి, జిల్లా గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, "సేవే లక్ష్యం -- సమాజమే కుటుంబం" అనే భావనతో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**..జూన్ 10న లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల ఎంపిక**

**1వ, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి**



పెద్దపల్లి ప్రతినిధి, మే- 30 ప్రజా జ్యోతి: 2026-27 విద్యా సంవత్సరానికి గాను పెద్దపల్లి జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్) పాఠశాలల్లో 1వ తరగతి, 5వ తరగతుల్లో ప్రవేశం కొరకు జిల్లాకు చెందిన అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు 1వ తరగతి (నాన్ రెసిడెన్షియల్) లో 70 సీట్లు, 5వ తరగతి (రెసిడెన్షియల్) లో 73 సీట్లు కేటాయించడం జరిగిందని ఆయన వివరించారు. కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- లోపు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- లోపు ఉండాలని, 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్ ప్రవేశం కోరే విద్యార్థులు 01.06.2020 నుండి 31.05.2021 మధ్య జన్మించి ఉండాలి, ఒక కుటుంబం నుండి ఒకరికి మాత్రమే ప్రవేశానికి అర్హత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల వారు దరఖాస్తు ఫారాలను మే 16 నుండి జూన్ 05 వరకు జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్ లోని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం నుండి పొందవచ్చును. పూర్తి చేసిన దరఖాస్తులను తగిన ధ్రువీకరణ పత్రాలతో (కులం, ఆదాయం, పుట్టిన తేదీ, ఆధార్ కార్డు మొదలైనవి) జతపరిచి జూన్ 06వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు అదే కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 10న లాటరీ పద్ధతి ద్వారా సీట్ల కేటాయింపు నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇతర వివరాల కొరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లేదా ఫోన్ నెంబర్లు 9014327045, 9989354155 నందు సంప్రదించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులకు ఘన సన్మానం

సుల్తానాబాద్, మే 30: (ప్రజా జ్యోతి) భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) పదో తరగతి విద్యార్థినుల ప్రతిభకు ఘన సన్మానం లభించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి ఫలితాల్లో విద్యాలయం 100 శాతం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ, ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ (ఐసీఐ) కరీంనగర్ ప్రేరణ రీజియన్-9 ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన 42 మంది విద్యార్థినులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్యలో మరింత రాణించాలని అతిథులు సూచించారు. అలాగే భవిష్యత్ ప్రణాళికలు, మానసిక ధైర్యం, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి స్వప్న మాట్లాడుతూ విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంతోనే వంద శాతం ఫలితాలు



సాధ్యమయ్యాయని అన్నారు. తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం తమ సంస్థ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీఐ రీజియన్-9 అధ్యక్షుడు ఇజ్జగిరి శ్రీనివాస్, డాక్టర్ చందా శ్రీనివాస్ రావు, మేరుగు నరేష్, రేపాక లింగమూర్తి, ప్రిన్సిపాల్ మోతె స్వప్న, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయాలను గుర్తించి వారిని మరింత ఉన్నత శిఖరాలకు చేరేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.

# జన గణన ప్రక్రియలో మరింత అవగాహన



**కరీంనగర్ కార్పొరేషన్, మే 30(ప్రజా జ్యోతి ):-** జన గణన ప్రక్రియలో మరింత అవగాహన పరిచిఖచ్చితమైన వివరాలను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సెన్సెస్ ఇంచార్జ్ చార్జ్ ఆఫీసర్ బషిరొద్దిన్ సూపర్ వైజర్లు ను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందింలో శనివారం రోజు " జన గణన " సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశం జరిగింది. మొదటి దశ (హౌజ్ లిస్టింగ్) జన గణన ప్రక్రియ విధానం, వివరాల సేకరిస్తున్న తీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. జన గణన పై పలు సూచనలు చేశారు. నగరంలోని హౌజ్ లిస్టు బ్లాక్ల ప్రకారం ప్రతి ఇంటినీ సర్వే చేసి... ఖచ్చితమైన వివరాలను సేకరించేలా సూపర్ వైజర్లు చర్యలు తీస్కోవాలన్నారు. కొంత మంది ఎన్యూమరేటర్లు ప్రక్రియను ఆలస్యంగా చేయడం జరుగుతుందని... వేగవంతం చేసేలా సూపర్ వైజర్లు సూచించాలన్నారు. నిర్ణిత గడువులోగా జన గణన పూర్తి చేయాలని ఆదేశించారు. జన గణన పై సర్వేకు ఎన్యూమరేటర్లు వెళ్లినప్పుడు ఇంటి యజమానులు స్పందించి వివరాలు ఇచ్చేందుకు సహాకరించేలా వారిని అవగాహన పరిచేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు చార్జ్ ఆఫీసర్లు వేణు, శ్రీధర్, జన గణన సూపర్ వైజర్లు, పాల్గొన్నారు.

## 10 వేల పండ్ల మొక్కలు నాటుతాం

**– మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజున గుమ్నూర్ సర్పంచ్ సురేష్ తీర్మానం**

**మంథని, మే 30(ప్రజాజ్యోతి):** మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పుట్టినరోజును పురస్కరించుకొని గుమ్నూర్ (లక్ష్మి పురం) గ్రామపంచాయతీలో సర్పంచ్ చెరుకు తోట సురేష్ పటేల్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శనివారం పండ్ల మొక్కలు నాటారు. రాబోయే రోజుల్లో మరో 10 వేల పండ్ల మొక్కలు నాటాలని పాలకవర్గం తీర్మానం చేశారు. స్త్రీ శిశు సంకేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాటలో భాగంగా పిల్ల లకు కొత్త దుస్తులు పంపిణీ చేసి బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామపంచాయతీ లో పాలకవర్గం మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీటు పంపిణీ చేసి సమర్ధవంతమైన పాలన అందిస్తానని ఆదర్శ గ్రామపంచాయతీగా ముందంజలో ఉంచే ప్రయత్నంలో మంత్రి ఆశీస్సులతో పాలన సాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకు తోట సురేష్ పటేల్, కార్యదర్శి అనూజా, ఉప సర్పంచ్ నక్క కుమార్, వార్డుసభ్యులు సంబోజి లక్ష్మి, నల్లి స్రవంతి, బందెల కవిత, బందెల ప్రభాకర్, సుంకరి మాధవి, పత్తి స్వప్న, ధరణి మహేందర్, అంగన్వాడి టీచర్ కమల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మెడికల్ అండ్ హెల్త్ వింగ్ ఆధ్వర్యంలో వృద్ధుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ..

**కరీంనగర్ టౌన్ ,మే 30(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరీంనగర్ పట్టణంలోని వాసవి వృద్ధుల ఆశ్రమంలో ఆశ్రమ వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఆధునిక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురావడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ఐటీ రంగాన్ని మరింత విస్తరించడం కోసం మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారని కొనియాడారు. మంత్రి శ్రీధర్ బాబు జన్మదినాన్ని



కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. వృద్ధులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో ముఖ్యమైన అంశమని, వారి ఆశీస్సులు సమాజానికి ఎంతో విలువైనవని చెప్పారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులతో ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మెడికల్ అండ్ హెల్త్ వింగ్ సభ్యులు, యువజన నాయకులు, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు పాల్గొన్నారు.

## పెద్దపెల్లి ఎమ్మెల్యే రాజీనామా చేయాలి



**ఎలిగేడు ప్రతినిధి** వరి కొనుగోళ్లలో జాప్యం అవకతవకలపై రాజీనామా చేయాలని ఎలిగేడు టిఆర్ఎస్ నాయకులు ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎన్ని అవకతవకలు జరిగినా పట్టించుకోవడంలేదని మిల్లర్లతో కుమ్మక్కై ఎమ్మెల్యే రైతులను దగా చేస్తున్నారని రైతుల ను పట్టించుకోని ఎమ్మెల్యే రాజనామా చేయాలని డిమాండ్ చేశారు

## వడ్లు కొనుగోళ్లను వేగవంతం చేయాలి.

**– బిజెపి మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ.**



**కొనరావుపేట, మే.30(ప్రజా జ్యోతి)** వడ్లు కొనుగోలను వేగవంతం చేయాలని కోనరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. కొనరావుపేట మండలం లోని తహసిల్దార్ కార్యాలయాన్ని బిజెపి నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ. ప్రభుత్వం దాన్యం కొనుగోలు వేగంగా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే వడ్లు కొనుగోలు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. వడ్లు కొనుగోలు విషయంలో ఆలస్యం చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గోట్టే రావచంద్రం, అజ్మీర్ తండా సర్పంచ్ జయరాం, ప్రధాన కార్యదర్శి ఎక్కడ దేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోతుకుమోహన్ ,అబ్బసాని రాములు, పొన్నం మహేష్, కదర్ల వికాస్, బ్రహ్మచారి, పిల్లి వెంకటేష్ ,సుధగోని సాయి కృష్ణ , బోయిని నరసయ్య, దుర్గ శంకర్, వినోద్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, మే 30 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిడుగు భాగ్య – గట్టయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిడుగు భాగ్య – గట్టయ్య మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ప్రజాసేవలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. అలాగే అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులు శ్రీధర్ బాబు కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి శ్రీధర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణే ధ్యేయం

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్



**కరీంనగర్ క్రైం,మే 30,ప్రజాజ్యోతి:** శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణే ప్రధాన ధ్యేయమని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు.శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని కమీషనరేట్లు, జిల్లాల ఎస్పై స్థాయి నుండి పైస్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.కరీంనగర్ నుండి సీపీ గౌష్ ఆలం అధికారులతో కలిసి పాల్గొన్నారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని డీజీపీ సూచించారు.విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే రాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేయడం,సీసీ కెమెరాల ఏర్పాటు పై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధితుల పట్ల ఫ్రెండ్లీ పోలీసింగ్ పాటించాలని సూచించారు.సీసీటీఎన్ఎస్‌లో కేసుల డేటా పూర్తి స్థాయిలో నమోదు చేయాలని,జీరో ఎఫ్ఐఆర్‌లను వెంటనే నమోదు చేయాలని సూచించారు.భూవివాదాల పరిష్కారంలో ఎస్ఓపీ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషనరేట్ పరిధిలోని పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు

# ఈదురుగాలుల బీభత్సం

## నేలకొరిగిన గ్రానైట్ పరిశ్రమ షెడ్.



**కొత్తపల్లి, మే 30( ప్రజాజ్యోతి )**కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం బావుపేట ఆసిఫ్‌నగర్ సమీపంలో శుక్రవారం రాత్రి వీచిన బలమైన ఈదురుగాలులు తీవ్ర నష్టం జరిగింది. ఈదురుగాలుల ధాటికి “భద్రాద్రి గ్రానైట్స్” పరిశ్రమకు చెందిన భారీ షెడ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది.షెడ్ కూలిపోవడంతో అందులో ఏర్పాటు చేసిన ఖరీదైన గ్రానైట్ కటింగ్ యంత్రాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పరిశ్రమలోని ఇతర సామగ్రి కూడా దెబ్బతినడంతో నిర్వాహకులకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ.1 కోట్లకు పైగా ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తోంది.ఘటన సమయంలో కార్మికులు అక్కడ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని స్థానికులు తెలిపారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన పరిశ్రమ నిర్వాహకులు నష్టాన్ని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా తీవ్రంగా నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని, తగిన నష్టపరిహారం అందించాలని వారు కోరారు.ఈ ఘటనతో పరిశ్రమ కార్యకలాపాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. సంబంధిత అధికారులు నష్టం వివరాలను సేకరించి బాధిత పరిశ్రమకు ప్రభుత్వ సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పొగాకు నెమ్మదిగా ప్రాణాలు తీసే విషం

**– మెడికవర్‌లో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం**




**కరీంనగర్ టౌన్, మే 30 (ప్రజాజ్యోతి )** పొగాకు వాడకం కేవలం ఒక చెడు అలవాటు మాత్రమే కాదని, అది నెమ్మదిగా మనిషి ఆరోగ్యాన్ని కబళించే ప్రమాదకర విషమని వైద్యులు హెచ్చరించారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో నిర్వహించిన అవగాహన సదస్సులో వైద్యులు పొగాకు, బీడీ, గుట్కా, తంబాకు వాడకం వల్ల కలిగే తీవ్ర ఆరోగ్య సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ పొగాకు వినియోగం నేరుగా గుండె ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. బీడీ, సిగరెట్, గుట్కా వంటి అలవాట్లు రక్తనాళాలను దెబ్బతీసి గుండెపోటు, అధిక రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తాయని వివరించారు. కొంతమంది ఒత్తిడి తగ్గించుకోవడానికి లేదా సరదాగా పొగ తాగడం ప్రారంభిస్తారని, కానీ అదే తర్వాత ప్రాణాంతక అలవాటుగా మారుతుందని చెప్పారు. నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్న వారిలో అధిక శాతం మంది పొగాకు వినియోగదారులేనని తెలిపారు. ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని పొగాకు ఉత్పత్తుల తయారీ సంస్థలు ఆకర్షణీయ ప్రచారాలు నిర్వహించడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఫ్లేవర్స్ కలిపిన పొగాకు పదార్థాలు, కొత్త రూపాల్లో అందుబాటులోకి తీసుకురావడం వల్ల యువతతో పాటు చిన్నపిల్లలు కూడా వీటి వైపు ఆకర్షితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాషన్‌గా మొదలైన పొగతాగే అలవాటు చివరికి వ్యసనంగా మారి ఆరోగ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని, కుటుంబ బంధాలను దెబ్బతీస్తోందని పేర్కొన్నారు. ఒక ఇంట్లో ఒక వ్యక్తి పొగతాగితే దాని ప్రభావం అతడికే పరిమితం కాదని, కుటుంబ సభ్యులపై కూడా తీవ్రంగా పడుతుందని హెచ్చరించారు. పొగతాగే వ్యక్తి విడుదల చేసే పొగను పీల్చడం వల్ల పిల్లలు, మహిళలు, వృద్ధులు, గర్భిణులు పరోక్షంగా అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం అధికమని వెల్లడించారు. చిన్నారుల్లో శ్వాసకోశ సమస్యలు, అలెర్జీలు, ఊపిరితిత్తుల ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందన్నారు. బీడీ కార్మికులు కూడా అధిక సంఖ్యలో క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్న పరిస్థితి ఆందోళనకరమని అన్నారు. చెడు అలవాట్లను జీవితంలోకి రానివ్వకుండా యువత జాగ్రత్త పడాలని, ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకోవాలని వైద్యులు పిలుపునిచ్చారు. మెడికవర్ సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, అబ్దుల్ వకీల్, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# జూన్1నఇందిరమ్మఇళ్లపండగ వేములవాడలో మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు సమీక్ష సామూహిక గృహ ప్రవేశాలు





**వేములవాడ,మే,30:ప్రజాజ్యోతి.** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల మహోత్సవాన్ని వేములవాడ పట్టణం లో అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించేందుకు మున్సిపల్ యంత్రాంగం సమాయత్తమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న సుమారు లక్ష ఇందిరమ్మ ఇళ్లకు జూన్ 1వ తేదీన సామూహిక గృహప్రవేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయడమే లక్ష్యంగా వేములవాడ స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో వార్డు అధికారులతో మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రస్తుత ప్రగతి, లబ్ధిదారుల తుది ఎంపిక ప్రక్రియ, క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలపై ఆయన సుదీర్ఘంగా, కూలంకషంగా చర్చించారు. ?ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదశాల ప్రకారం జూన్ 1న నిర్వహించబోయే గృహప్రవేశాల మహోత్సవానికి వేములవాడ పట్టణ పరిధిలో నిర్మాణ పనులు పూర్తయిన ఇళ్లన్నింటినీ తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను స్పష్టం చేశారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ పట్టణంలో పూర్తి పారదర్శకమైన, అవినీతి రహిత పాలన సాగుతోందని ఆయన కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి ఇందిరమ్మ ఇల్లు దక్కాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, ఇందులో ఎలాంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి అందాల్సిన వివిధ విడతల ఆర్థిక సాయం, నిధులు సకాలంలో, నేరుగా వారి ఖాతాల్లోనే జమ అయ్యేలా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ?ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఎక్కడా నత్తనడకన సాగడానికి వీల్లేదని, లబ్ధిదారులకు ఇబ్బంది కలిగిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా సరే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. వార్డు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని, లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపుల్లో గానీ, మరేదైనా సాంకేతిక విభాగంలో గానీ సమస్యలు ఎదురైతే వాటిని అక్కడికక్కడే పరిష్కరించి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. జూన్ 1న జరిగే ఈ బృహత్తర కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, హౌసింగ్ ఏఈ సౌజన్య, మున్సిపల్ ఉన్నతాధికారులు, వార్డు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలో రూ.50 కోట్ల పనుల సింగిల్ టెండర్ రద్దు చేయాలి

### – ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్



**కరీంనగర్ కలెక్టరేట్, మే 30( ప్రజాజ్యోతి )**కరీంనగర్, మే 30: కరీంనగర్ నగరపాలక సంస్థలో రూ.50 కోట్ల అభివృద్ధి పనులకు సంబంధించిన 69 పనులపై దాఖలైన సింగిల్ టెండర్‌ను వెంటనే రద్దు చేసి, తిరిగి నూతన టెండర్లను ఆహ్వానించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎఫ్‌బీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ సుడా పరిధిలో సింగిల్ టెండర్ దాఖలైతే రద్దు చేసిన అధికారులు, నగరపాలక సంస్థలో రూ.50 కోట్ల పనులకు 69 పనులపై సింగిల్ టెండర్ వచ్చినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం యూఐడీఎఫ్ నిధుల కింద నగరంలోని 66 డివిజన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ.50 కోట్లు విడుదల చేసిందని, ఈ నిధులతో చేపట్టే 87 పనులకు టెండర్లు పిలవగా 69 పనులకు కేవలం ఒక్క టెండర్ మాత్రమే దాఖలుకావడం అనేక అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి పోటీ లేకుండా టెండర్ ప్రక్రియను ప్రభావితం చేశారని ఆరోపించారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆర్థిక నష్టం జరిగే అవకాశముందని, ప్రజాధనం వినియోగంలో పారదర్శకత దెబ్బతింటుందని అన్నారు. భారీ పనులకు సాధారణంగా పలువురు కాంట్రాక్టర్లు పోటీ పడే అవకాశం ఉండగా, ఈసారి ఒక్క బిడ్ మాత్రమే రావడం వెనుక ఉన్న కారణాలను సమగ్రంగా పరిశీలించాలని కమిషనర్‌ను కోరారు. టెండర్ నిబంధనల అమలు, అర్హత ప్రమాణాలు, బిడ్ ప్రక్రియలో పారదర్శకత అంశాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అలాగే సింగిల్ టెండర్‌కు సహకరించిన అధికారుల పాత్రపై కూడా విచారణ నిర్వహించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ జోక్యం చేసుకుని సింగిల్ టెండర్ వ్యవస్థను రద్దు చేయించాలని విజ్ఞప్తి చేసిన బండారి శేఖర్, భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే భారీ నిధుల పనుల్లో కూడా ఇదే తరహా పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ సింగిల్ టెండర్ అంశంపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో 27వ డివిజన్ కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగెళ్ల కిరణ్ కుమార్, పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు కెమెరా బద్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సత్యప్రసాద్ కు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వినతి పత్రం అందజేత.



**ప్రజా జ్యోతి, కోరుట్ల రూరల్, మే 30)**కోరుట్ల మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల సంభవించిన.అగ్నిప్రమాదాల కారణంగా భారీగాదగ్ధమైన ఈత వనాల సమస్యపై కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను కలిసి వినతిపత్రం అందజేశారు...కోరుట్ల మండలం లోని సంగెం, ఐలాపూర్,మాధాపూర్,చిన్నమెట్‌పల్లి, మోహన్‌రావుపేట్ ,కోరుట్ల పట్టణ పరిధి తదితర గ్రామాల్లో తీవ్ర ఎండల కారణంగా జరిగిన అగ్నిప్రమాదాల్లో ఈత చెట్లు దగ్ధమయ్యాయని, దీంతో వందలాది గౌడ కుటుంబాలు జీవనాధారాన్ని కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు..ప్రభుత్వం తరఫున తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల ద్వారా వెంటనే నష్ట అంచనా సర్వే నిర్వహించి తగిన పరిహారం మంజూరు చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కోరారు.అలాగే అగ్నిప్రమాదాలు సంభవించిన గ్రామాల్లో ఈత వనాల వద్ద ప్రత్యేకంగా వాటర్ బోర్లు మంజూరు చేసి నీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## అధికారులు రాక నామమాత్రంగా . సివిల్ రైస్ డే.



**కాల్వ శ్రీరాంపూర్ మే 30 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .చిన్న రాతుపల్లి గ్రామంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన అంటరానితనం నిర్మూలన కార్యక్రమానికి పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో సభ నామమాత్రంగా జరిగింది. ప్రతి నెల చివరి వారంలోఒక గ్రామాన్ని జిల్లా అధికారులు ఎంపిక చేసి ఆ గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించుటకు ఆదేశాలు జారి చేస్తారు. సంబంధిత మండల అధికారులు ఎంపిక చేసిన గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉంటుంది. కార్యక్రమంలో దళితవాడలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మూడో నమ్మకాల పై అవగాహన కల్పిస్తూ వారి హక్కుల గురించి వివరించవలసి ఉంటుంది. అలాంటి కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు రావాల్సి ఉంటుంది. అయినప్పటికీ ప్రభుత్వ ఆశయాన్ని తుంగలో తొక్కి అధికారులు రాక పోవడంతో ఉన్న అధికారులతో నామమాత్రంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చూపుతూ చేతులు దులుపుకుంటున్నారని పలువురు దళిత సంఘాల నాయకులు దళితులు తదితరులు విమర్శిస్తున్నారు. వివిధ శాఖల అధికారులు రాకపోవడంతో వారి సమస్యలు చెప్పుకోలేక కొంతమంది దళితులు నిరుత్సాహానికి గురవుతు సభకు హాజరు కాక పోతున్న మని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు. ప్రజాప్రతి నిధులు. చర్య తీసుకొని అన్ని శాఖల అధికారులతో. అంటరానితనం నిరూమ్లల కార్యక్రమాన్ని నిర్వహించాలని. పలువురు దళిత సంఘాల నాయకులు. దళితులు తదితరులు కోరుతున్నారు.

## మహిళా సాధికారతకు మహిళా వారోత్సవాలు నాంది



**రాయికల్, మే 30 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాల విజయోత్సవ ర్యాలీ మరియు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా సాధించిన ప్రగతిని వివరించారు. అలాగే ఉల్లాస్ అభ్యాసకులను అభినందిస్తూ, మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడే బ్యాంకు లింకేజ్, స్త్రీనిధి సేవలు, లోన్ బీమా, ప్రమాద బీమా, స్నేహ సంఘాలు, వృద్ధ మహిళా సంఘాల ఏర్పాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ సాయి రెడ్డి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, ఏపీఎం నరహరి, సీసీ లావణ్య, వివోఏలు రాధ, రాజశ్రీ, లావణ్య, వివో కార్యవర్గ సభ్యులు, ఉల్లాస్ అభ్యాసకులు పాల్గొన్నారు. మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, ప్రభుత్వ సంక్షేమ పథకాల సద్వినియోగం ద్వారా మహిళలు మరింత అభివృద్ధి సాధించాలని వక్తలు ఆకాంక్షించారు.

## ప్రైవేటు వద్దు అంగన్వాడి ముద్దు.. అమ్మ మాట అంగన్వాడి బాట



**రాయికల్, మే 30 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని వడ్డెర కాలని గ్రామ పంచాయతీలో సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిరవ్వహించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ పిల్లల తల్లుల సమావేశంలో మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో కి పిల్లలను పంపాలని ప్రీస్కూల్ విద్య పిల్లల భవిష్యత్తుతో పునాదిలా ఉంటుందని వారి మానసిక ఎదుగుదలకు ఎంతగానో తోడ్పడుతుందని మరియు పిల్లల మేధో వికాసం మెరుగుపడడానికి అంగన్వాడీ ప్రీస్కూల్ విద్య చాలా వరకు పిల్లలను మంచి మార్గంలో నడవడానికి ఎంతగానో తోడ్పడుతుందని ప్రైవేట్ స్కూల్ కు ధీటుగా అంగన్వాడి బోధన ఉంటుందని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దివ్య జ్యోతి, వార్డు సభ్యులు రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ బియ్యని సుజాత, కారోబార్ జలంధర్, వివోఏ రోజా, కమల, లతికా, రమేష్ , విజయ, లక్ష్మీ పిల్లల తల్లులు, తదితరులు పాల్గొన్నారు

## స్నేహానికి నిలువెత్తు నిదర్శనం.. గణేష్ చికిత్సకు క్లాస్‌మేట్స్ ఆర్థిక సహాయం



రాయికల్, మే 30 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన గణేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స కోసం చికిత్స పొందుతున్నాడు. గణేష్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అతని చిన్ననాటి స్నేహితులు, 1996--97 బ్యాచ్ క్లాస్‌మేట్స్ మానవత్వంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. గణేష్ సర్జరీ కోసం స్నేహితులు కలిసి రూ. 21,500 నగదు సహాయాన్ని అందజేసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు స్నేహితుల సేవాభావాన్ని అభినందిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచి సహాయం చేసిన చిన్ననాటి మిత్రులందరికీ గణేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సహాయం తనకు ఎంతో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. "కష్టంలో తోడుగా నిలిచిన స్నేహితులే నిజమైన మిత్రులు" అని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## బీర్ పూర్ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న జిల్లా జడ్జీలు



బీర్‌పూర్, మే 30 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని శనివారం జగిత్యాల జిల్లా ఇంచార్జి జడ్జి సునీత – మహేందర్ రెడ్డి, పీడీఎం కోర్టు జడ్జి లావణ్య ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థాన సిబ్బంది, ఆలయ పునర్నిర్మాణ కమిటీ (రేనవేషన్ కమిటీ) సభ్యులు భీమనాతి లవన్ కుమార్ మరియు బీర్ పూర్ మండల ఎస్ఐ సబ్బని రాజు తదితరులు పాల్గొన్నారు. జడ్జీల రాకను పురస్కరించుకుని పోలీసులు ఆలయ పరిసరాల్లో గట్టి బందోబస్తు నిర్వహించారు.



# భారీ అగ్నిప్రమాదం

- రామాజీపేట, లింగాపూర్‌లో రైతులకు తీవ్ర నష్టం
- వరి గడ్డి కట్టలు అగ్నికి ఆహుతి
- మోటర్లు, పైప్‌లైన్లు కాలిపోవడంతో రైతుల ఆవేదన



రాయికల్, మే 30 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలంలోని రామాజీపేట, లింగాపూర్ గ్రామాల పరిసర ప్రాంతాల్లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుని రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. ఒక్కసారిగా చెలరేగిన మంటలు గాలికి వేగంగా వ్యాపించి సుమారు వంద ఎకరాలకు పైగా విస్తరించాయి. ఈ ప్రమాదంలో వరి గడ్డి కట్టలు, మామిడి తోటలు, చెట్లపై ఉన్న మామిడికాయలు పూర్తిగా దగ్ధమయ్యాయి. పొలాల గట్ల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ మోటర్లు, పైప్‌లైన్లు కూడా మంటల్లో కాలిపోయాయి.

**ఫైర్ ఇంజన్ లేక రైతుల ఇబ్బందులు**

రాయికల్ మండలంలో స్థానికంగా అగ్నిమాపక వాహనం లేకపోవడంతో ప్రమాదాల సమయంలో వెంటనే స్పందించే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు సమీప ప్రాంతాల నుంచి ఫైర్ సిబ్బంది చేరుకునేలోపే పంటలు, ఆస్తులు పూర్తిగా కాలిపోతున్నాయని వాపోయారు. మండల కేంద్రంలోనే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసి ప్రత్యేక ఫైర్ ఇంజన్ అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**అప్రమత్తతతో మంటలు అదుపులోకి**

మంటలు రామాజీపేట, లింగాపూర్ గ్రామాల శివార్ల నుంచి నివాస ప్రాంతాల వైపు వ్యాపించడంతో గ్రామస్తులు అప్రమత్తమయ్యారు. లింగాపూర్ గ్రామంలో సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తులతో కలిసి మంటలను అదుపు చేశారు. నీరు, మట్టి సహాయంతో గంటల పాటు శ్రమించి మంటల వ్యాప్తిని అరికట్టారు. గ్రామస్తులు, పోలీసులు, ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించకపోతే ఇండ్లకు కూడా ముప్పు వాటిల్లేదని స్థానికులు తెలిపారు. పంట అవశేషాలు పూర్తిగా కాలిపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని చవిచూశారు. బాధిత రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించి ఆదుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్నిప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# కనకదుర్గమ్మ ఆలయ రహదారి పనులకు రెవెన్యూ, పోలీసు రక్షణ కల్పించాలని వినతి



రాయికల్, మే 30 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గన్నెగుట్టపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే సిమెంట్ రహదారి నిర్మాణ పనులు సజావుగా పూర్తి చేసేందుకు రెవెన్యూ, పోలీసు రక్షణ కల్పించాలని కోరుతూ గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు శనివారం తహసీల్దార్ మరియు పోలీసు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. మహితాపూర్ గన్నెగుట్టపై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ సన్నిధి ప్రాంతీయ భక్తులకు ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా మారిందని, ప్రతి రోజు అలాగే ప్రతి శుక్రవారం, దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాయికల్ మండలంతో పాటు కోరుట్ల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మేడిపల్లి, జగిత్యాల, సారంగాపూర్ తదితర మండలాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. ఆలయ అభివృద్ధికి పలువురు దాతలు సహకరించగా, గతంలో రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు నిధుల ద్వారా మెట్లు, సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ. 30 లక్షలు, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిధుల ద్వారా మెట్ల రైలింగ్ ఏర్పాటుకు రూ. 4 లక్షలు మంజూరై పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అనంతరం మిగిలిన సిమెంట్ రహదారి పనుల కోసం రాజ్యసభ సభ్యుడు దామోదర్ రావు మరో రూ. 15 లక్షలు మంజూరు చేయడంతో పనులు ప్రారంభమై సుమారు 70 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అయితే రహదారి పనులు కొనసాగుతున్న సమయంలో కొందరు పట్టాదారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, పనులు చేపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరింపులకు పాల్పడుతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు ఆత్మహత్యకు పాల్పడతామని హెచ్చరిస్తూ పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఆలయానికి వెళ్లే సిమెంట్ రహదారి మిగిలిన పనులు పూర్తి చేసే సమయంలో రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, పోలీసు సిబ్బంది, ముఖ్యంగా మహిళా కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని తహసీల్దార్ నాగార్జునకు, స్థానిక ఎస్ఐ సుధీర్‌రావుకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహితాపూర్ ఉపసర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, వార్డు సభ్యులు, యాదవ సంఘం అధ్యక్షుడు బున గంగామల్లయ్య, అనుమల్ల రమ సత్యనారాయణ, భూపెల్లి పరమేష్, తొగిటి నవీన్ కుమార్, గ్రామ నాయకులు అనుమల్ల సత్యనారాయణ, కొల్ల కృష్ణారెడ్డి, పాలడుగు లింగారెడ్డి, ఆలయ క్యాషియర్ నాగిరెడ్డి రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.